42% రిజర్వేషన్లు ఇవ్వకుంటే అగ్నిగుండమే!

- కులగణన చేశాకే స్థానిక ఎన్నికలు పెట్టాలి
- కాంగ్రెస్ కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలి
- ఢిల్లీలో కాంగ్రెస్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం
- బీసీ మేధావుల సభలో వక్తల హెచ్చరిక

బీసీ మేధావుల సభలో మాట్లాడుతున్న రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు, చిత్రంలో బీఆర్ఎస్ శాసనమండలి పక్ష నేత సిరికొండ మధుసూదనాచారి తదితరులు

హైదరాబాద్, జూలై30 (నమస్తే తెలంగాణ): కులగణన నిర్వహించి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని, లేదంటే రాష్ట్రం అగ్నిగుండమవుతుందని బీసీ మేధావులు హెచ్చరించారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మాటను రాహుల్‌గాంధీ నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. బీసీ మేధావుల ఫోరం ఆధ్వర్యంలో రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు అధ్యక్షతన హైదరాబాద్‌లోని హోటల్ తాజ్‌కృష్ణలో మంగళవారం నిర్వహించిన బీసీ కుల సంఘాలు, రాజకీయ నాయకుల విస్తృత సమావేశంలో వక్తలు మాట్లాడుతూ బీసీ కులగణనకు జీవో ఇచ్చి 5 నెలలైనా గణన మొద లుపెట్టలేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ఇచ్చిన కామారెడ్డి డిక్లరేషన్‌ను అమలు చేయాల్సిందేనని తేల్చిచెప్పారు. లేకుంటే బీసీలంతా ఏకమై గ్రామస్థాయి నుంచి పోరాటాలు చేస్తామని, ఢిల్లీలోని కాంగ్రెస్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

రాజ్యాధికారంలో బీసీల స్థానం ఎక్కడ? : ఎమ్మెల్సీ సిరికొండ

తెలంగాణలో 90 శాతానికి పైగా వెనుకబడిన వర్గాలున్నాయని, కానీ రాజ్యాధికారంలో వారి స్థానం ఎక్కడ ఉన్నదని ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి ప్రశ్నించారు. 75 ఏండ్లలో జరగాల్సిన న్యాయం జరగలేదని, రావాల్సిన వాటా రాలేదని చెప్పారు. ఉద్యమాల ద్వారానే ఎన్నో సాధించుకున్నామని, హక్కులను కూడా అదే తరహాలో సాధించుకోవాలని పిలుపునిచ్చారు.

కులగణనతోనే న్యాయం: రాజారాం

కులగణనతోనే బీసీలకు న్యాయం జరుగుతుందని బీసీ జనసభ అధ్యక్షుడు రాజారాం యాదవ్ అభిప్రాయపడ్డారు. మొదటి నుంచీ బీసీలు వెనుకబాటుకు గురవుతూ వస్తున్నారని వాపోయారు.ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లకు తాము వ్యతిరేకం కాదని, 50 శాతానికి పైగా ఉన్న బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

గద్దెనెక్కాక విస్మరిస్తున్నరు : వీహెచ్

బీసీల ఓట్లతో గద్దెనెక్కిన తర్వాత వారిని విస్మరిస్తున్నారని మాజీ ఎంపీ వీ హన్మంతరావు మండిపడ్డారు. బీసీలకు న్యాయం జరుగడం లేదని, రాహుల్, రేవంత్ ఇచ్చిన హామీ లు అమలు చేయాలని, లేకుంటే పార్టీకి చెడ్డపేరు వస్తుందని చెప్పారు. త్వరలోనే రాహుల్, సోనియా, కేసీ వేణుగోపాల్‌ను కలిసి ఇక్కడ కులగణన చేయాలని కోరుతానని చెప్పారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ రాజకీయంగా ఎన్ని దూరాలున్నా బీసీల ప్రయోజనం విషయం లో తాను ఎప్పుడూ బీసీల పక్షానే నిలుస్తానని చెప్పారు. తనకు సీఎం రేవంత్‌రెడ్డి కావాల్నా, బీసీలు కావాల్నా అని అడిగితే బీసీలే కావాలంటానని స్పష్టంచేశారు. మంత్రి పదవి కూడా అక్కరలేదని, బీసీలే ముఖ్యమని చెప్పా రు. ఇటీవల కులగణనపై సెక్రటేరియట్‌లో సమావేశానికి తనను పిలిచారని, అప్పుడు మాజీ మంత్రి జానారెడ్డి బీసీల 42 శాతాన్ని స్కిప్ చేద్దామని సలహా ఇస్తే తాను జోక్యం చేసుకొని కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో పేజీ 16, పేరా 1లో ఇచ్చిన హామీని గుర్తుచేశానని చెప్పారు. సీఎంను కలిసిన అడ్వకేట్ జనరల్, అడిషనల్ అడ్వకేట్ జనరల్‌లో ఒక్కరూ బీసీలు లేరని చెప్పగా తనకు ఇంట్రస్ట్ లేదని చెప్పారని అంటే బీసీలకు ఇచ్చే ఉద్దేశం లేదా అని ప్రశ్నించారు. సమావేశంలో కౌన్సిల్ డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, జస్టిస్ ఈశ్వరయ్య, జస్టిస్ చంద్రకుమార్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్, ఆలిండియా ఓబీసీ జేఏసీ చైర్మన్ సాయిని నరేందర్, జాజుల శ్రీనివాస్‌గౌడ్, బీసీ సమాజ్ అధ్యక్షుడు సంగెం సూర్యారావు, బీసీ విద్యార్థి సంఘాల జేఏసీ చైర్మన్ డాక్టర్ ఎల్చాల దత్తాత్రేయ, బీసీ బిడి వ్యవస్థాపకుడు చామకూర రాజు, కేవీ గౌడ్, ప్రొఫెసర్లు పీఎల్ విశ్వేశ్వర్ రావు, సింహాద్రి, ఇనుగంటి తిరుమలి, ప్రభంజన్ యాదవ్, చెరుకు సుధాకర్, పూల రవీందర్, వినయ్‌కుమార్, ఆకుల లలిత, బీఎస్ రాములు తదితరులు పాల్గొన్నారు.

ఫాస్టాగ్ సర్వీసులపై కొత్త రూల్

రేపటి నుంచి అమల్లోకి • అక్టోబర్ 31 వరకు సమయం

హైదరాబాద్, జూలై 30 (నమస్తే తెలంగాణ): ఫాస్టాగ్ సర్వీసులపై ఆగస్టు 1 నుంచి కొత్త రూల్ అమల్లోకి రానున్నది. వాహనం కొనుగోలు చేసిన 90 రోజుల్లోగా వాహన రిజిస్ట్రేషన్ నంబర్‌ను ఫాస్టాగ్ నంబర్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. లేకుంటే హిట్‌లిస్టులో ఉంటుంది. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ)జూన్‌లో ఫాస్టాగ్‌కి సంబంధించి మార్గదర్శకాలు జారీ చేసింది. ఫాస్టాగ్ సర్వీస్ ప్రొవైడర్ కంపెనీలకు అన్ని షరతులు నెరవేర్చేందుకు ఆగస్టు 1 నుంచి అక్టోబర్ 31 వరకు సమయం ఉంటుంది. నూతన ఫాస్టాగ్‌ని జారీ చేయడం, సెక్యూరిటీ డిపాజిట్, కనీస రీఛార్జ్‌ని కూడా ఎన్‌పీసీఐ నిర్ణయించింది.

సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

అర్జున్ 70 - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
ముకుంద్ ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
తారకరామ - కాచిగూడ 11.15,6.00PM
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.30,9.30PM
SVC లక్ష్మి - కర్మన్‌ఘాట్ 11.30,6.30PM
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00,2.00,6.00,9.00
AMB ఏఎంబి - గచ్చిబౌలి 10.05,1.15,4.40,7.10,7.30, 10.10,10.35, తమిళ్: 10.20,4.20
AAA ఏఏఏ - అమీర్‌పేట్ 10.35 1.40,4.35,7.35,10.30 తమిళ్: 4.25
లక్ష్మీకళ - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.15
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 10.35,1.30,4.30,7.35,10.35
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.45,1.40,4.35,7.30,10.40
ASIAN ఏషియన్‌రాధిక - కాప్రా 10.40,1.35,7.40,10.45 తమిళ్ : 4.40PM
జెపి ఎ/సి - చందానగర్ 10.35,1.30,4.30,7.35,10.35
షా కాంప్లెక్స్ - చింతల్ 11.15,2.30,6.15,9.30
ASIAN సినిమార్ట్ - ఆర్.సి.పురం 10.45,1.40,4.45,7.40,10.40
ఎం.జె.ఆర్ - నారపల్లి 10.35,1.30,4.30,7.35,10.35
PRASADS ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 11.45,5.15,10.45PM తమిళ్ : 2.30,8.00PM
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 10.30,1.40,4.50,8.00,11.00
PVR సెంట్రల్ - పంజాగుట్ట 10.30 1.40,8.00 తమిళ్: 4.50,11.00
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 10.30,1.20,4.30,7.40,10.50
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 10.30,1.40,4.50,8.00,11.00 తమిళ్: 10.00,7.35PM
PVR గలేరియా - పంజాగుట్ట 10.00,1.10,4.20,7.30,10.40
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 10.10,1.20,4.30,7.40,10.50
PVR పివిఆర్ - మూసారంబాగ్ 10.20,1.10,4.20,7.30,10.40
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 1.30,7.50, తమిళ్: 10.20,4.40,11.00
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 10.30,1.40,4.50,8.00,11.00
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 10.10,1.20,4.30,7.40,10.50
PVR ఎస్2 - మల్లాపూర్ 10.00 1.10,4.20,7.30, తమిళ్: 10.40PM
Cinépolis లులు మాల్ - కూకట్‌పల్లి 10.30,1.30,4.30,7.35,10.30 తమిళ్ : 7.30PM
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి 10.30,1.30,4.30,7.30,10.30 తమిళ్ : 7.30PM
Cinépolis డి.ఎస్.ఎల్ - ఉప్పల్ 10.30,1.30,4.30,7.30,10.30 తమిళ్ : 8.05PM
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 10.30,1.30,4.30,7.30,10.30 తమిళ్ : 7.50PM
Cinépolis సుధ ఎ/సి - శాలిబండ 11.15,2.15,5.15,8.15,11.15
మిరాజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,5.00,8.00,11.00
మిరాజ్ సినిమాస్ - ఐడిపిఎల్ 11.00,2.00,5.00,8.00,11.00
మిరాజ్ సినిమాస్ - చందానగర్ 11.00,2.00,5.00,8.00,11.00
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 11.00,1.55,4.50,7.50 10.20 తమిళ్: 8.00PM
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.00,2.00,5.00,8.00,11.00
లక్ష్మీనరసింహ - మియాపూర్ 11.00,2.00,5.00,8.00,11.00
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.20,1.25,4.30,7.30,10.40
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 10.20,1.25,4.30,7.30,10.40 తమిళ్ : 4.00,9.50PM
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 10.10,4.30,7.40,10.40
INOX సత్వనెక్లెస్ మాల్స్ - కవాడిగూడ 10.30,1.35,4.40,7.45,10.50
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ 10.30,1.15,4.20,7.25,10.30
AMB ఏఎంఆర్ - మౌలాలి 10.15,1.00,4.00,10.00 తమిళ్: 10.30,4.30,7.30,10.30
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్ 10.15,1.00,4.00,7.00, 10.00 తమిళ్: 5.00PM
MOVIETIME స్కైమాల్ - సనత్‌నగర్ 10.15,1.00,4.00,7.00,10.00
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి 9.00,11.30,2.15,5.00, 7.45,10.30 తమిళ్: 5.15PM
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.50,1.45,4.35,7.25,10.30
TIVOLI టివోలి ఎ/సి - సికింద్రాబాద్ 10.30,1.20,7.40,10.50
విజయలక్ష్మి - ఎల్‌బినగర్ 10.45,4.45,7.30,10.30
జిపిఆర్ - కూకట్‌పల్లి 10.201.15,4.15,7.00,10.15
పద్మావతి కాంప్లెక్స్ - కాచిగూడ 2.15,9.15PM
మెగా ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
విజేత 70 ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
వైజయంతి ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00
సూపర్ ఎ/సి - బాలాపూర్ 11.15,2.15,6.15,9.15
సాయిరంగ ఎ/సి - మియపూర్ 11.00,2.00,6.00,9.00
రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.15,2.15,6.00,9.00
శ్రీరాములు ఎ/సి - మసాపేట్ 11.30,2.30,6.30,9.30
సాయిపూజా ఎ/సి - సూరారం 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ ఎ/సి - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
VLS శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.30,2.30,6.00,9.15
రంగ 70 ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ 70 - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ ఎ/సి - ఖైరతాబాద్ 11.30,2.45,6.15,9.30
SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
SVC సంగీత - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
తాక్కూరి ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00
సాయిరామ్ ఎ/సి - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
శివరంజని ఎ/సి - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
అలంకార్ ఎ/సి - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
జగదాంబ ఎ/సి - ఘట్‌కేసర్ 11.00,2.00,6.00,9.00
స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.15,2.00,6.00,9.00
జ్యోతి 70 ఎ/సి - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
సంపూర్ణ ఎ/సి - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
శివశక్తి 70 ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 11.15,2.15,6.00,9.00
శ్రీకృష్ణ ఎ/సి - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.30,6.15,9.30
సంతోష్ ఎ/సి - ఇబ్రహింపట్నం 11.00,2.00,6.00,9.00
రామకృష్ణ 70 ఎ/సి - అబిడ్స్ 11.30,2.30,6.00,9.15
శ్రీలక్ష్మి కళామందిర్ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి ఎ/సి - కీసర 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర ఎ/సి - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
GLOBAL CINEMAS LLP

కాగితాల్లోనే కులగణన!

- అమలుపై నిలదీస్తున్న బీసీ సంఘాలు
- 42శాతం రిజర్వేషన్ అమలుకు పట్టు
- అసాధ్యమనే భావనలో సర్కారు
- అందుకే స్థానిక ఎన్నికలకు హడావుడి

హైదరాబాద్, జూలై 30 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో కులగణన నిర్వహించి, బీసీల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతామని అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ప్రకటించింది. దీనికి చట్టబద్ధత కూడా కల్పిస్తామని హామీ ఇచ్చింది. కానీ, ఆచరణలో మాత్రం విఫలమైంది. అధికారం అందినా చట్టబద్ధత ఊసెత్తలేదు. తెలంగాణ సామాజిక, ఆర్థిక, కుల సర్వే చేపడతామని తీర్మానం మాత్రమే చేసింది. తరువాత పార్లమెంట్ ఎన్నికలకు ముందు కులగణన కోసం రూ.150 కోట్లను కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసినా ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. మార్గదర్శకాలను రూపొందించ లేదు. ప్రస్తుత బడ్జెట్‌లోనూ అందుకు ఎలాంటి కేటాయింపులు చేయలేదు. మరోవైపు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం సన్నద్ధమవుతున్నది. ఇప్పటికే ప్రభుత్వ ఆదేశాలతో అధికారులు సైతం ఆ దిశగా ముమ్మర కసరత్తు ప్రారంభించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన అంశాన్ని పక్కన పెట్టనున్నట్టు అర్థమవుతున్నదని బీసీ సంఘాల నేతలు అభిప్రాయపడుతున్నారు.

ముందుకుపోవడం ఎలా?

కులగణన ఎలా నిర్వహిస్తారనే అంశం సర్వత్రా చర్చనీయాంశమైంది. ఒకవైపు న్యాయపరమైన చిక్కులు, మరోవైపు సుప్రీంకోర్టు మార్గదర్శకాలు అడ్డంకిగా నిలిచేలా ఉన్నట్టు తెలుస్తున్నది. ఇటీవలే ప్రభుత్వ పెద్దలు పంచాయతీ ఎన్నికలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కులగణన అంశం కూడా చర్చకు వచ్చినట్టు తెలుస్తున్నది. కులగణన సాధ్యాసాధ్యాలపై చర్చించినట్టు సమాచారం. కులగణన నిర్వహించేందుకు ఎక్కువ సమయం పడుతుందనే అభిప్రాయవ్యక్తమైనట్టు అధికార వర్గా లు తెలిపాయి. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకా రం కులగణన నిర్వహించే వెసులుబాటు మాత్ర మే ఉన్నది. ఓటరు జాబితా ఆధారంగా బీసీ రిజర్వేషన్లను స్థిరీకరించాలన్నా 4-5 నెలలకు మించి సమయం పట్టే అవకాశమున్నది. ప్రస్తుత డెడికేటెడ్ కమిషన్ కాలపరిమితి ఆగస్టు 31తో ముగుస్తుంది. కమిషన్‌ను యథావిధిగా కొనసాగిస్తే ఎలాంటి ఇబ్బంది ఉండబోదు, మళ్లీ కొత్తగా కమిషన్ ఏర్పాటు చేసి నిర్వహించాలంటే మరింత సమయం పడుతుందనేది అధికారుల వాదన. దీనికితోడు కాంగ్రెస్ పార్టీ కులగణన హామీతోపాటు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చింది. సుప్రీంకోర్టు నిబంధనల మేరకు మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించకూడదు. ఈ నేపథ్యంలోనే ఇప్పుడు ముందుకు పోవడం ఎలా? అనేదానిపై సర్కార్ అంతర్మథనంలో పడిపోయిందని ఆ పార్టీ నేతలే చెప్తున్నారు. ఒడిశా తరహాలో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు మినహా మరే రిజర్వేషన్లు లేకుండానే ఎన్నికలకు వెళ్లాలనే నిర్ణయానికి వచ్చినట్టు తెలిసింది.

నిలదీస్తున్న బీసీ సంఘాలు

కామారెడ్డి బీసీ డిక్లరేషన్ హామీని అమలు చేయాలని రాష్ట్రంలోని బీసీ సంఘాలు ఇప్పటికే డిమాండ్ చేస్తున్నాయి. రాష్ట్రంలో ఇంటింటి సమగ్ర కులాల గణన (సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ రంగాల వారీగా) నిర్వహించి, బీసీలకు 42శాతం రిజర్వేషన్లను ఉపకులాల వారీగా కల్పించిన అనంతరమే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నాయి. ఇప్పటికే కులగణన కోసం పలు బీసీ సంఘాలు యాత్రలు చేపట్టగా, ఆ దిశగా ప్రభుత్వంపై మరింత ఒత్తిడిని పెంచేందుకు మరికొన్ని సంఘాలు భవిష్యత్తు కార్యాచరణను ప్రకటించేందుకు సిద్ధమవుతున్నాయి.

విద్యుత్తు విచారణ కమిషన్ కొత్త చైర్మన్‌గా జస్టిస్ మదన్ బీ లోకూర్

ఉత్తర్వులు జారీచేసిన రాష్ట్ర ప్రభుత్వం

హైదరాబాద్, జూలై 30 (నమస్తే తెలంగాణ): తెలంగాణలో విద్యుత్తు విచారణ కమిషన్ నూతన చైర్మన్‌గా సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ మదన్ భీమ్ రావు లోకూర్ నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జస్టిస్ లోకూర్ ఉమ్మడి ఏపీలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు. విద్యుత్తు కమిషన్ చైర్మన్‌గా జస్టిస్ నర్సింహారెడ్డి స్థానంలో జస్టిస్ లోకూర్ వ్యవహరిస్తారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన విద్యుత్తు ఒప్పందాలపై విచారణకు రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ నర్సింహారెడ్డితో విచారణ కమిషన్‌ను ఏర్పాటుచేసిన సంగతి తెలిసిందే. జస్టిస్ నర్సింహారెడ్డి విద్యుత్తు అంశంపై ప్రెస్‌మీట్ పెట్టి మరీ ఏకపక్షంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై పలు ఆరోపణలు చేశారు. విచారణకు హాజరు కావాలని కేసీఆర్‌ను నోటీసులు జారీచేశారు. ఆ కమిషన్ విచారణను సవాల్‌చేస్తూ కేసీఆర్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై సుప్రీంకోర్టు జూలై 16న విచారణ జరిపింది. ఇరుపక్షాల తరఫున సీనియర్ న్యాయవాదులు వాదనలు వినిపించారు. ఈ నేపథ్యంలో విచారణ కమిషన్ నుంచి తప్పుకుంటున్నట్టు సుప్రీంకోర్టుకు జస్టిస్ నర్సింహారెడ్డి లేఖ పంపారు. దీంతో ఆయన స్థానంలో మరొకరి నియామకానికి అత్యున్నత న్యాయస్థానం సమయం ఇచ్చింది. దీంతో జస్టిస్ లోకూర్‌ను నూతన చైర్మన్‌గా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది.

సుప్రీంకోర్టులో సుదీర్ఘకాలం

జస్టిస్ లోకూర్ సుప్రీంకోర్టులో సుదీర్ఘ కాలం న్యాయమూర్తిగా పనిచేశారు. ఢిల్లీలో 1953 డిసెంబర్ 31న ఆయన జన్మించారు. 1977లో ఢిల్లీ యూనివర్సిటీ నుంచి ఎల్ఎల్‌బీ డిగ్రీ పొందారు. సుప్రీంకోర్టు, ఢిల్లీ హైకోర్టుల్లో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. సివిల్, క్రిమినల్, రాజ్యాంగం, రెవెన్యూ, సేవల చట్టాల్లో ఆయనకు సుదీర్ఘ అనుభవం ఉన్నది. గతంలో ఆయన అదనపు సొలిసిటర్ జనరల్‌గా, ఢిల్లీ హైకోర్టు శాశ్వత న్యాయమూర్తిగా, గౌహతి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు. 2011 నవంబర్ 15 నుంచి 2012 జూన్ 3 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు.

న్యాయవాదుల ఎన్‌రోల్‌మెంట్‌కు అధిక రుసుము వసూలు చేయరాదు

రాష్ట్రాల్లోని బార్ కౌన్సిళ్లకు సుప్రీంకోర్టు ఆదేశం

న్యూఢిల్లీ, జూలై 30: న్యాయ విద్య పూర్తిచేసుకున్న గ్రాడ్యుయేట్స్‌ను న్యాయవాదులుగా నమోదుచేసుకోవడానికి రాష్ట్రాల్లోని బార్ కౌన్సిల్స్ అధిక రుసుము వసూలు చేయరాదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇది న్యాయవాద వృత్తిలో అణగారిన, ఎస్సీ, ఎస్టీ వర్గాల సమాన భాగస్వామ్యంపై ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేసింది. ఏప్రిల్ 22న రిజర్వ్ చేసిన తీర్పును, సీజేఐ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం మంగళవారం వెలువరించింది. న్యాయవాదుల చట్టం-సెక్షన్ 24 ప్రకారం, ఎన్‌రోల్‌మెంట్ ఫీజుగా జనరల్ క్యాటగిరీ కింద రూ.650, ఎస్సీ, ఎస్టీ క్యాటగిరీకి రూ.125 మాత్రమే వసూలు చేయాలని, అంతకు మించి వసూలు చేయరాదని ధర్మాసనం పేర్కొన్నది. 'ఎన్‌రోల్‌మెంట్ ఫీ, స్టాంప్ డ్యూటీ తప్ప.. అంతకు మించి రాష్ట్రాల్లోని బార్ కౌన్సిల్స్, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వసూలు చేయకూడదు. ముందస్తు షరతులు విధించరాదు' అని సర్వోన్నత న్యాయస్థానం తెలిపింది. గుజరాత్, ఒడిశా, ఉత్తరాఖండ్, జార్ఖండ్, కేరళ రాష్ట్రాల్లోని బార్ కౌన్సిల్స్ ఎన్‌రోల్‌మెంట్ ఫీగా అధిక రుసుములు వసూలు చేస్తున్నాయని ఆరోపిస్తూ కొంతమంది న్యాయవాదులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

పాంగాంగ్ సరస్సుపై చైనా కొత్త వంతెన

- *తేలికపాటి వాహనాల రాకపోకలు షురూ*



న్యూఢిల్లీ: లఢక్‌లోని పాంగాంగ్ సరస్సుపై చైనా కొత్త వంతెన నిర్మాణాన్ని పూర్తి చేసింది. దీనికి సంబంధించిన చిత్రాలను 'ఎన్‌డీటీవీ' 2022 జనవరిలోనే ప్రచురించింది. 400 మీటర్ల పొడవైన ఈ వంతెనపై ప్రస్తుతం తేలికపాటి వాహనాల రాకపోకలు సాగుతున్నట్టు ఈ నెల 22న ఎన్‌డీటీవీకి అందిన కొత్త చిత్రాలు స్పష్టం చేస్తున్నాయి. 1958 నుంచి చైనా ఆధీనంలో ఉన్న భూభాగంలో నిర్మితమైన ఈ వంతెన.. లఢక్‌లో భారత్-చైనా మధ్య గల వాస్తవాధీన రేఖకు సమీపాన ఉన్నది. పాంగాంగ్ సరస్సు ఉత్తర-దక్షిణ ప్రాంతాల మధ్య వేగంగా రాకపోకలు సాగించేలా ఈ వంతెన చైనా బలగాలకు వీలుకల్పిస్తుంది. భారత్‌కు అభిముఖంగా చైనా బలగాలను నేరుగా, త్వరగా మోహరించేందుకు ఈ వంతెన దగ్గరి దారిలా ఉపకరిస్తుందని ఉపగ్రహ చిత్రాల నిపుణుడు, ఇంటెల్ ల్యాబ్ పరిశోధకుడు డామియన్ సైమన్ తెలిపారు.

విపక్షాలను వేధించే దర్యాప్తు సంస్థలను తొలగిస్తాం

సమాజ్‌వాది అధినేత అఖిలేశ్ • కేజ్రీవాల్ విడుదలకు 'ఇండియా' డిమాండ్



న్యూఢిల్లీ, జూలై 30: తాము అధికారంలోకి వస్తే విపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకొంటున్న దర్యాప్తు సంస్థలను తొలగిస్తామని సమాజ్‌వాదీ అధినేత అఖిలేశ్ యాదవ్ అన్నారు. ఆరోగ్యం క్షీణిస్తున్న నేపథ్యంలో ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌ను జైలు నుంచి విడుదల చేయాలని ఇండియా కూటమి నేతలతో కలిసి ఆయన కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కూటమి నేతలు భారీ ర్యాలీ నిర్వహించారు. కష్టకాలంలో ధైర్యంగా పోరాడుతున్న ఆప్ కార్యకర్తలకు తమ పార్టీ అండగా ఉంటుందని అఖిలేశ్ అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విపక్షాల గొంతును అణచివేయాలని చూస్తున్నదని ఇండియా కూటమి నాయకులు ఆరోపించారు. రావుస్ కోచింగ్ సెంటర్ ఘటనలో ముగ్గురు విద్యార్థుల మృతికి కేంద్రమే కారణమని వారు దుయ్యబట్టారు. కుట్రలో భాగంగా ఆప్‌ను అంతం చేయాలని, ఢిల్లీ ప్రభుత్వాన్ని బలహీనపరచాలని కేంద్రం భావిస్తున్నదని సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ నాయకుడు దీపాంకర్ భట్టాచార్య అన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక ప్రజాస్వామ్యం ప్రజలకు దూరమైపోయిందని సీపీఐ జనరల్ సెక్రటరీ రాజా విమర్శించారు. కేజ్రీవాల్ షుగర్ స్థాయిలు తగ్గిపోయాయని ఆప్ ఢిల్లీ కన్వీనర్ గోపాల్‌రాయ్ తెలిపారు. కేజ్రీవాల్‌ను జైల్లోనే చంపేందుకు బీజేపీ ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు.

కండోమ్‌తో జాగ్రత్త!

- టాప్ బ్రాండ్స్ ఉత్పత్తుల్లో విష రసాయనాలు
- లూబ్రికెంట్స్‌లోనూ పీఎఫ్ఏఎస్ కెమికల్స్
- వంధ్యత్వం, క్యాన్సర్ రావొచ్చు: నిపుణులు

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, జూలై 30 (నమస్తే తెలంగాణ): కండోమ్స్, లూబ్రికెంట్స్ కారణంగా భవిష్యత్తులో వంధ్యత్వం, క్యాన్సర్ సమస్యలు ఎదురయ్యే ప్రమాదమున్నదని వినియోగదారుల భద్రత వేదిక మామావేషన్ సంస్థ ఓ అధ్యయనంలో వెల్లడించింది. పర్యావరణంతో కలిసిపోనటువంటి శాశ్వత రసాయనాలుగా పేర్కొనే పీఎఫ్ఏఎస్ కెమికల్స్‌ను కండోమ్స్ తయారీలో వాడుతున్నారని తెలిపింది. ట్రోజన్ ఆల్ట్రా థిన్ కండోమ్స్, కే-వై జెల్లీ క్లాసిక్ లూబ్రికెంట్ వంటి ప్రఖ్యాత బ్రాండ్ ఉత్పత్తులు సహా పలు కంపెనీల ఉత్పత్తుల్లో పీఎఫ్ఏఎస్ కెమికల్స్‌ను ఎక్కువ మోతాదులో వాడుతున్నట్టు గుర్తించామని వివరించింది.

ఏమిటీ పీఎఫ్ఏఎస్ కెమికల్స్?

పర్-అండ్ పాలీఫ్లూరోఆల్కైల్ సబ్‌స్టాన్సెస్‌ను పీఎఫ్ఏఎస్ కెమికల్స్‌గా పిలుస్తారు. 15 వేలకు పైగా సింథటిక్ కెమికల్స్‌తో దీన్ని తయారు చేస్తారు. ఎన్నేండ్లయినప్పటికీ ఇవి నీరు, అగ్ని, నూనె, గ్రీజు ఇలా పర్యావరణంలోని ఏ పదార్థంతోనూ కలిసిపోవు. అందుకే వీటిని ఫరెవర్ కెమికల్స్ (శాశ్వత రసాయనాలు)గా పిలుస్తారు. కార్పెంటింగ్, పెయింట్లు, ఫైర్ ఫైటింగ్ ఫోమ్స్‌లో వీటిని ఎక్కువగా వాడుతారు.

ఏ సమస్యలు రావొచ్చు?

పీఎఫ్ఏఎస్ కెమికల్స్ కలిసిన కండోమ్స్, లూబ్రికెంట్స్‌ను వాడితే వంధ్యత్వం, క్యాన్సర్‌తోపాటు కాలేయం దెబ్బతినడం, థైరాయిడ్ సమస్యలు, సంతాన లోపాలు, రోగనిరోధక శక్తి తగ్గిపోవడం వంటి సమస్యలు ఎదురవ్వొచ్చని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు.

బలవంతపు మతమార్పిళ్లకు పాల్పడితే జీవితఖైదు

బిల్లుకు యూపీ అసెంబ్లీ ఆమోదం

లక్నో: చట్ట విరుద్ధ మతమార్పిడి (సవరణ బిల్లు) 2024కు ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. శిక్షలను మరింత పెంచారు. మోసపూరితంగా, బలవంతంగా మతమార్పిడిలకు పాల్పడినట్టు తేలితే యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తారు. గతంలో ఈ చట్టం కింద గరిష్ఠంగా పదేండ్ల శిక్ష, రూ.50 వేల జరిమానా ఉండేది. ఒక వ్యక్తి బెదిరించినా, దాడి చేసినా, పెళ్లి చేసుకున్నా, పెళ్లి చేసుకుంటానని వాగ్దానం చేసినా, మత మార్పిడి ఉద్దేశంతో మహిళ, మైనర్‌ను అక్రమ రవాణా చేసినా ఈ చట్టాన్ని ప్రయోగిస్తారు.

గత ఏడాది కుక్క కాటుతో 286 మంది మృతి

న్యూఢిల్లీ: గత ఏడాది దేశవ్యాప్తంగా 30.5 లక్షల కుక్క కాటు కేసులు నమోదయ్యాయని, 286 మంది మరణించారని మంగళవారం లోక్‌సభలో ఓ ప్రశ్నకు కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ రాతపూర్వక సమాధానమిచ్చారు. 'కుక్కల దాడుల ఘటనలను అరికట్టాలంటే వాటి జనాభా నియంత్రణ ముఖ్యమైంది. స్థానిక ప్రభుత్వాలు కుక్కల జనాభా నియంత్రణ, యాంటీ రాబిస్ వ్యాక్సినేషన్ చేపడుతున్నాయి. ప్రజలకు, ప్రభుత్వ యంత్రాంగాలకు తగిన మార్గదర్శకాలు కూడా జారీచేస్తున్నాం' అని వివరించారు.

గ్రీన్‌కార్డు హోల్డర్లకు మూడు వారాల్లో అమెరికా పౌరసత్వం!

వాషింగ్టన్: అమెరికాలో గ్రీన్‌కార్డు ఉన్న భారతీయులు మూడు వారాల్లో పౌరసత్వం కూడా పొందవచ్చని ఏషియన్ అమెరికన్ పసిఫిక్ ఐలాండర్స్ (ఆపీ) విక్టరీ ఫండ్ చైర్మన్ శేఖర్ నరసింహన్ తెలిపారు. బైడెన్ ప్రభుత్వంలో పౌరసత్వం పొందటం సులువు అని పేర్కొన్నారు. నవంబర్‌లో అధ్యక్ష ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో అత్యధికంగా ఉన్న భారతీయుల ఓటు కీలకం కానున్నది. సుమారు 10 లక్షల మంది భారతీయులు గ్రీన్ కార్డు కోసం వేచి ఉన్నట్టు గణాంకాలు తెలుపుతున్నాయి. వీరిలో డాక్టర్లు, ఇంజినీర్లు, శాస్త్రవేత్తలు వంటి నైపుణ్యం గల మేధావులు ఉన్నారు. గ్రీన్‌కార్డు ఉండి ఐదేండ్లుగా అమెరికాలో నివసిస్తున్నవారు వెంటనే పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకోవాలని నరసింహన్ సూచించారు. ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ అధ్యక్ష బరిలో నిలిచిన నేపథ్యంలో భారతీయ అమెరికన్లు, ఆసియా వాసుల్లో ఆసక్తి నెలకొంది.

ఓఆర్ఓపీపై జాప్యమెందుకు?

కేంద్రానికి సుప్రీం 2లక్షల జరిమానా



న్యూఢిల్లీ: ఒకే ర్యాంక్ ఒకే పింఛన్(ఓఆర్ఓపీ) పథకం ఆధారంగా రిటైర్డ్ రెగ్యులర్ కెప్టెన్లకు చెల్లించాల్సిన పింఛన్లపై ఏండ్ల తరబడి ఎలాంటి నిర్ణయం తీసుకోని కేంద్రంపై సుప్రీంకోర్టు మంగళవారం ఆగ్రహం వ్యక్తం చేసింది. రూ.2 లక్షల జరిమానా విధించింది. ఆ సైనిక సంక్షేమ నిధులకు జమ చేయాలని ఆదేశించింది. నవంబర్ 14లోపు సమస్య పరిష్కరించకపోతే రిటైర్డ్ రెగ్యులర్ కెప్టెన్లకు 10% పింఛను పెంచాలని తామే ఆదేశాలు జారీ చేస్తామని పేర్కొంది. నవంబర్ 25కు తదుపరి విచారణను వాయిదా వేసింది.

2009 బడ్జెట్‌లో 26 రాష్ట్రాల పేర్లు లేవు

విపక్షాల విమర్శలపై నిర్మలా సీతారామన్

న్యూఢిల్లీ: బీహార్, ఏపీలకే కేంద్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించారన్న ప్రతిపక్షాల ఆరోపణల్ని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఖండించారు. బడ్జెట్ ప్రసంగంలో రాష్ట్రాల పేరు లేనంత మాత్రాన, ఆ రాష్ట్రానికి నిధులు ఇవ్వలేదనటం సరికాదని, ప్రతిపక్షాలు ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నాయని అన్నారు. మంగళవారం లోక్‌సభలో బడ్జెట్‌పై మాట్లాడుతూ 2024-25 బడ్జెట్‌లో అన్ని రాష్ట్రాలకూ నిధుల కేటాయించినట్టు చెప్పారు. 'యూపీఏ హయాంలో 2009-10 బడ్జెట్‌లో 26 రాష్ట్రాల పేర్లు లేవు. ఆ రాష్ట్రాలకు నిధులు ఇవ్వలేదని అనుకోవచ్చా' అని నిర్మల అన్నారు. మోదీ సర్కార్ ప్రవేశపెట్టిన తాజా బడ్జెట్‌పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధాని మోదీ తన కుర్చీని కాపాడుకునేందుకు మిత్ర పక్షాలకు చెందిన ఓ రెండు రాష్ట్రాలకు బడ్జెట్‌లో పెద్ద మొత్తంలో నిధులు కేటాయించటం వివాదాస్పదమైంది.

విజయవంతమైన 5వ వారం

సంధ్య 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.15,2.45,6.30,10.00
కోణార్క్ 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30 (3డి)
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 10.45,2.15,5.50,9.15
సుష్మ - వనస్థలిపురం 11.00,2.15,6.00,9.15
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15
తాక్కూరి - ఇ.సి.ఐ.ఎల్ 11.30,2.30,6.30,9.30
నర్తకి ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
ఆరాధన - తార్నక 11.00,2.15,6.00,9.15
స్వప్న 35 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 2.15PM
AMB ఏఎంబి ఎ/సి- గచ్చిబౌలి 10.00,1.05,4.10,7.05,10.40
AAA ఏఏఏ - అమీర్‌పేట్ 10.05,1.25,3.50,7.10,10.15
ASIAN సినీప్లానెట్ - కొంపల్లి 12.45,4.00,7.10,10.35PM
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 2.15PM
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 1.00,4.15,7.30,10.40PM
ASIAN రాధిక 70 ఎ/సి - కాప్రా 4.05,7.20,10.40PM
జెపి సినిమా - చందానగర్ 10.15,1.15,4.25,7.30,10.35
సినిమార్ట్ - ఆర్.సి.పురం 10.25,1.30,4.20,7.15,10.25
ఎం.జె.ఆర్ ఎ/సి - నారపల్లి 12.45,4.00,7.10,10.35PM
షా - చింతల్ 6.15PM
PRASADS ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 11.50,5.00,10.20PM
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.00,6.30,10.15PM
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 10.20,1.05,7.20,11.00PM
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి 4.30PM
Cinépolis డి.ఎస్.ఎల్ - ఉప్పల్ 4.40PM
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 4.05PM
Cinépolis సుధ ఎ/సి - శాలిబండ 9.40,12.55,7.35PM
మిరాజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 11.20,6.40,10.20PM
మిరాజ్ సినిమాస్ - ఐడిపిఎల్ 12.00,6.40,10.20PM
మిరాజ్ సినిమాస్ - చందానగర్ 11.20,6.40,10.20PM
రాఘవేంద్ర ఎ/సి - మల్కాజ్‌గిరి 12.30,7.20PM
లక్ష్మీనరసింహ - మియాపూర్ 12.30,7.20PM
INOX ఐనాక్స్ ఎ/సి - బంజారాహిల్స్ 10.30,6.30PM
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 11.15,3.00,6.45,10.30PM
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 2.30,10.00PM
INOX సత్వనెక్లెస్ మాల్స్ - కవాడిగూడ 10.45,6.15PM
INOX అశోక మాల్ - వై.జంక్షన్ 10.45,2.30,6.15,10.00
AMB ఏఎంఆర్ ఎ/సి - మౌలాలి 11.15,3.00,6.45,10.30PM
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్ 10.00,4.30,10.45PM
MOVIETIME ప్లాటినమ్ ఎ/సి - గచ్చిబౌలి 10.00,1.30,7.45PM
MOVIETIME స్కై మాల్ - సనత్‌నగర్ 11.45,6.15PM
TIVOLI టివోలి - సికింద్రాబాద్ 10.40,4.25,10.45PM
ASIAN సినీ స్క్వేర్ ఎ/సి - ఉప్పల్ 10.15,1.20,4.30,7.35,10.40
లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్ 2.35,6.10,9.45PM
విజయలక్ష్మి ఎ/సి - ఎల్‌బినగర్ 1.00,7.15,10.45PM
జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి 10.00,7.15,10.45PM
అపర్ణ సినిమాస్ ఎ/సి - నల్లగండ్ల 11.10,1.10,4.30,7.15,11.00

తెలుగు 3డి వెర్షన్
PRASADS ప్రసాద్ ఎ/సి - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 7.45PM
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 10.00,7.05PM
PVR ఆర్‌కె ఎ/సి - పంజాగుట్ట 10.30PM
PVR ఐకాన్ ఎ/సి - హైటెక్‌సిటీ 10.00,4.15,11.00PM
PVR గలేరియా - పంజాగుట్ట 1.00,7.15,11.00PM
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 10.10,4.15,10.20PM
PVR పివిఆర్ - మూసారంబాగ్ 10.40,7.05PM
PVR పివిఆర్ - మల్లాపూర్ 2.45,6.30,10.15PM
PVR ప్రెస్టన్ ప్రైమ్ ఎ/సి - గచ్చిబౌలి 12.35,7.10PM
PVR Atrium ఎ/సి - గచ్చిబౌలి 10.20,7.05,10.50PM
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి 10.20,11.15PM
Cinépolis లులు మాల్ - మల్కాజ్‌గిరి 10.10,10.50PM
Cinépolis DSL ఎ/సి - ఉప్పల్ 6.55,10.30PM
Cinépolis మంత్రామాల్ ఎ/సి - అత్తాపూర్ 10.10PM
లక్ష్మీనరసింహ - మియాపూర్ 12.30,7.20PM
GLOBAL CINEMAS LLP